dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER
కరీంనగర్ సంపుటి :1 సంచిక 34 శనివారం 26 సెప్టెంబర్ 2026
కరీంనగర్ సిటీ సమాచారం

## ఎస్టీయూటీఎస్ 80 వసంతాల విజయోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

### ఎస్టీయూ 80 వసంతాల వైభవ ఉత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ డీసీ**
ఎస్టీయూ స్టేట్ టీచర్స్ యూనియన్ 80 వసంతాల వైభవ ఉత్సవాన్ని విజయవంతం చేద్దామని ఆ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిన్నింటి తిరుపతి రావు, కోట శ్యామ్ కుమార్ అన్నారు. హుజురాబాద్, సైదాపూర్, శంకరపట్నం,వీణవంక, మానకొండూర్‌లలోని మండల వనరుల కేంద్రాల్లో శుక్రవారం ఎస్టీయూ 80 వసంతాల వైభవ ఉత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిన్నింటి తిరుపతి రావు, కోట శ్యామ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఎస్టీయూ ఆవిర్భవించి 80 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఈనెల 27న (ఆదివారం) హైదరాబాద్ నాగోల్ లో శుభం కన్వెన్షన్ లో 80 వ వసంతాల విజయోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు హాజరవుతున్నారని చెప్పారు. కరీంనగర్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు పొందుతున్న ఎన్నో ప్రయోజనాలను ఎస్టీయూ సంఘం సుదీర్ఘ పోరాటాల ద్వారా మనకు సాధించేందేనన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**కరీంనగర్ డీసీ**
కరీంనగర్ శాఖ 2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గానికి శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. ప్రెసిడెంట్ గా డా. అరుణ్ కతారి సాగర్ హాస్పిటల్ సర్జన్ ఎన్నికయ్యారు. గౌరవ కార్యదర్శిగా డా. చల్లూరి విజయ్ కుమార్ ఎస్వీ హాస్పిటల్ పిల్లల వైద్యులు, కోశాధికారిగా డా. ఆడెపు మానస, సుధా హాస్పిటల్ స్త్రీల వైద్య నిపుణురాలు ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డా. అలీం ప్రకటించారు. అక్టోబర్ నెల మొదటి తారీఖు నుంచి కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.


Dr. ARUN KATARI, PRESIDENT


Dr. VIJAY KUMAR CHALLURI Honorary Secretary


Dr. ADEPU MANASA TREASURER

## కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

**చిన్నపాటి లోపానికీ తావులేకుండా ఏర్పాట్లు..**
**అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి**
**ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి..**
**కార్యక్రమం ఆదర్శంగా నిలవాలి**
**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ డీసీ :**
ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల జరగనున్న కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా చిన్నపాటి లోపానికీ తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

**భవనాన్ని పరిశీలించిన కలెక్టర్**
శుక్రవారం రాత్రి నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు అధికారులతో
కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ చాంబర్, సమావేశ మందిరం, అదనపు కలెక్టర్ల చాంబర్లు, మంత్రుల సమీక్ష సమావేశాల కోసం ఏర్పాటు చేసిన హాళ్లు, ఇతర గదులను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.

**పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవం**



నూతన కలెక్టరేట్ భవనాన్ని అత్యంత సుందరంగా అలంకరించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

**ప్రోటోకాల్‌కు ప్రాధాన్యం**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్‌ను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. వారికి స్వాగతం పలకడంతో పాటు కార్యక్రమం పూర్తయ్యే వరకు సమన్వయం చేసేందుకు లైజనింగ్ అధికారులను ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించి కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వేదిక, ప్రెస్ గ్యాలరీ, అతిథులు, ప్రజలు, మీడియాకు అవసరమైన ఇతర సదుపాయాల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశ మందిరంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశాన్ని ముందుగానే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం ఘనంగా, సమర్థవంతంగా జరిగేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, ఏవో సుధాకర్, ఆర్అండ్‌బీ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాల నిర్మూలన సమిష్టి బాధ్యత

**అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**కరీంనగర్ :**
మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్ ను తీర్చిదిద్దాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాస్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ వాడకంపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదన్నారు. తరచుగా హాస్టల్లో, బస్టాండ్ ల వద్ద తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్స్ మూలాలను సమూలంగా అంతం చేస్తామని, డ్రగ్స్ వినియోగం, అమ్మకం తదితర సమాచారాన్ని తమకు తెలియజేయాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులు వయోవృద్ధుల, పోషణ సంరక్షణ చట్టాలకు సంబంధించిన పోస్టర్, బుక్ లేట్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, జిల్లా వైద్యాధికారి రాజగోపాల్, ఎక్సైజ్ పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు కరీంనగర్‌లో గొర్రెలు, మేకల బీమా పథకం ప్రారంభం

**ఇద్దరు మంత్రుల రాక!**
కరీంనగర్ డీసీ

**కరీంనగర్ జిల్లా గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇందిరా భవన్‌లో గొర్రెల పెంపకం దారుల ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరగనుంది. కొత్తగా ఎన్నికైన సంఘం జిల్లా అధ్యక్షుడు బాసవేని మల్లయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎన్. లింగారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గొర్రెలు-మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య, సమాఖ్య ఎండీ డాక్టర్ బి. సుబ్బారాయుడు హాజరుకానున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల వల్ల జీవాల పెంపకం దారులు నష్టపోకుండా ఉండేందుకు రూపొందించిన 'గొర్రెలు-మేకల బీమా పథకాన్ని' రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు.**